


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం, 20 సెప్టెంబర్ 2024

పేజీలు: 02

## రుణమాఫీ కోసం అఖిల పక్ష పార్టీల నిరసన

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 19



రైతులకు షరతుల్లేని రుణమాఫీ చేయకపోతే ప్రభుత్వం రైతుల ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందని రైతు జేఏసీ ప్రతినిధులు అన్నారు.రైతు కార్యచరణ పిలుపు మేరకు మాక్లూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం రైతులు ఆందోళన నిర్వహించారు. తహశీల్దార్ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కమిటీ నాయకులు మాట్లాడుతూ., షరతులు లేకుండా రు.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా రు. 7,500 చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రభాకర్, గోపు రంజిత్ కుమార్, బీజేపి మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్, గంగోని సంతోష్, సూక్కి సుధాకర్, కొక హైమద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఎఫెక్ట్.

### భారీగా మద్యం అమ్మకాలు

బిక్కనూర్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం అమ్మకాలు రెట్టింపు స్థాయిలో కొనసాగాయి. గురువారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున వినాయక నిమజ్జనాలు ఉండడంతో మద్యం అమ్మకాలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీనికి తోడు మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో వినాయక సామూహిక నిమజ్జనం సందర్భంగా అక్కడ వైన్సులు, బార్ షాపులు మూసి ఉంచాలని ఆదేశాలు రావడంతో అక్కడినుండి మద్యం ప్రియులు, వినాయక మండపం నిర్వాహకులు పట్టణానికి వచ్చి మద్యాన్ని కొనుగోలు చేయడంతో గురువారం ఒక్కరోజే డబుల్ మద్యం అమ్మకాలు కొనసాగాయి. వైన్స్ వద్ద మధ్యాహ్నం నుండి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారితో రద్దీ ఏర్పడింది. మద్యం వ్యాపారులకు రామాయంపేటలో మద్యం షాపులు మూసి ఉంచడంతో పెద్ద మొత్తంలో మద్యం విక్రయాలు జరిగి కలిసి వచ్చింది

## కులం పేరుతో అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.

### ఎస్పీకి వినతి పత్రం





కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 19

కులాంతర పెళ్లి చేసుకున్న దంపతులు అంత్యక్రియలకు హాజరైతే సాంఘిక బహిష్కరణ చేసి కులం పేరుతో అవమానపరిచిన వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య, జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి నాగభూషణం. జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాజన్న ఉమ్మడి జిల్లా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లని శివ మాట్లాడుతూ., తాడ్వాయి గ్రామానికి చెందిన ఎస్సీ (మాదిగ) కులానికి చెందిన ఎరుకట్ల అక్షయ అదే గ్రామానికి చెందిన బీసీ కుర్మా కులానికి చెందిన బీర్ల అనిల్ గత ఐదు నెలల క్రితం ప్రేమించుకొని కులాంతర పెళ్లి చేసుకోవడం జరిగిందని, గత నెల అనిల్ మేనమామ బీర్ల రాజయ్య మృతి చెందాడని తెలిస్తే అంత్యక్రియలకు వెళ్ళినందుకు మాదిగ కులానికి చెందిన అమ్మాయితో ఎప్పుడైతే పెళ్లి చేసుకున్నావో అప్పుడే నీవు కూడా మాదిగ కులానికి చెందిన వాడివి అయినవని, మీరిద్దరూ ఇక్కడ ఉంటే మేము అంత్యక్రియలు చేయమని చెప్పడంతో వెంటనే అక్కడి నుండి తిరిగి రావడం జరిగిందని తెలిపారు. దీనిపైన తాడ్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీస్ స్టేషన్కి వెళ్తే ఎస్సై అవమానించి మాట్లాడుతున్నాడని తెలిపారు. అంతే కాకుండా కుర్మా కులస్తులు అనిల్ వారి అమ్మానాన్నతో కుర్మా కులస్తులతో మాట్లాడిన కూడా 5 లక్షల రూపాయల జరినామా అనిల్ కు విధిస్తామని అనడం జరిగిందని, దీనిపైన గురువారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే జిల్లా ఎస్పీ వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ, అనిల్ పాల్గొన్నారు.

## డిమాండ్లను వెంటనే అమలు చేయాలి.

### ఆరోగ్య శ్రీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్



ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లా ఆరోగ్యశ్రీ మిత్రాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ., ఆరోగ్య మిత్రాలు గత 16 సంవత్సరాల నుండి ఆరోగ్యశ్రీ ఉద్యోగాలు నిర్వర్తిస్తూ స్కిల్ ఎంప్లాయిస్ అయ్యుండి, అన్ స్కిల్డ్ జీతం తీసుకోవడం బాధాకరం అన్నారు. వీళ్లు సమ్మె నోటీస్ ఇచ్చి 45 రోజులు అయినప్పటికీ కూడా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చెప్పకపోవడంతో శాంతియుత మార్గంలో నిరవధిక సమ్మె చేస్తున్నారని, వీరికి మా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. వీరి ప్రధాన డిమాండ్ అయినటువంటి క్యాడర్ చేంజ్ మరియు జీవో 60 ప్రకారం జీతాలు తక్షణమే పెంచాలని సమాన పనికి మా వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు . రేపు ఆరోగ్య శాఖ మంత్రి తో జరిగే చర్చలు ఆరోగ్య మిత్రాలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్రాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు అల్లావుద్దీన్, గంగాధర్ లు మాట్లాడుతూ., ప్రభుత్వం ఆరోగ్య మిత్రాల సమస్యలు పరిష్కారం విషయంలో కాలయపన చేస్తూ ఆరోగ్య మిత్రాలను ఆందోళనకు గురి చేయడం విచారకరం అన్నారు . తక్షణమే క్యాడర్ చేంజ్ మరియు జీవో 60 ప్రకారం జీతాల పెంపు చేయాలని సమాన పనికి సమాన వేతన చట్టం అమలు చేసి ఆరోగ్యమిత్రలకు అండగా ఉండాలని కోరారు. రేపు జరగబోయే చర్చలు మిత్రులకు అనుకూలంగా సఫలం కావాలని సమస్యలు పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో జరిగే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం ఆజ్యం పోసినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్రాలు కృష్ణవర్ధన్, మహేందర్, అంజయ్య,అనిల్, జయవర్దన్, మహేష్, రాజు, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ పేట్ గ్రామ పంచాయతీని తనఖీ చేసిన డీపీవో.





నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటరు జాబితా ను మరియు అభ్యంతరాలను పరిశీలించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, త్రాగు నీటి పైప్ లైన్లు లి కేజీలు లేకుండా చూడాలని, త్రాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపట్టాలని ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శి కిష్టయ్య ను ఆదేశించారు. అనంతరం ఆయన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులతో చర్చించారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేంకట్ రామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్ఐ బొజ్జ మహేష్

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్

ఈ నెల 28 న నిర్వహించే లోక్ అదలత్ ను ఎల్లారెడ్డి మండలంలోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బొజ్జ మాహేష్ అన్నారు. గురువారం ఎస్ఐ బొజ్జ మహేష్ మాట్లాడుతూ., లోక్ అదాలత్ లో సమస్యను సత్వరంగా పరిష్కరించు కోవచ్చున్నారు. కక్షిదారులు రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్, సివిల్, చిన్న, చిన్న కుటుంబ కలహాలు, సరిహద్దు వివాదాలు, దొమ్మి కేసులు మొదలైన వివాహ, కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, చిట్ ఫండ్స్, ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్ కేసులు ఇతర కేసులపై లోక్ అదాలత్ వేదిక ద్వారా పరిష్కరించుకోవాల న్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా విముక్తి చెందాలంటే లోక్ అదాలత్ లో రాజీ మార్గం ఎంచుకోవడం ఉత్తమం అన్నారు. కక్షిదారులు రాజీ




కుదుర్చుకొని నేర రాహిత మండలంగా తీర్చి దిద్దాలన్నారు. కేసులలో ఇరుక్కొని కోర్టుల చుట్టూ సంవత్సరాలుగా తిరిగే బదులు లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన కేసులలో పోలీసుఅధికారులు, పెద్దల సమక్షంలో మాట్లాడుకుని సమస్యను పరిష్క రించుకోని ఇరువురి మధ్య సఖ్యత పెంచు కోవచ్చ న్నారు.

# రాహుల్ గాంధీ పై బీజేపీ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల నిరసన.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్

లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. గురువారం మండల కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనలు వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబమన్నారు. రాహుల్ గాంధీ గారి ఇమేజ్ పెరుగుతున్న



నేపథ్యంలో ఓర్వలేక ఇటువంటి వ్యాఖ్యలు బీజేపీ నాయకులు చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తూ మరో సారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మాజీ సర్పంచ్ లు బాల్ రెడ్డి , కృష్ణారెడ్డి, విఠల్, జీవరత్నం, నాయకులు సంజీవులు, ప్రభాకర్ , సంగయ్య, హనుమంత్ రెడ్డి , దేవకుమార్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

బిక్కనూర్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తామని, కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ అధ్యక్షుడు తిరుమల్ స్వామి చెప్పారు. గురువారం మండలంలోని ఇసన్నపల్లిలో రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న 500 కే సిలిండర్ సర్టిఫికెట్ లను గ్రామంలోని లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉ చిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్



సౌకర్యం, 500 కే గ్యాస్, రైతు రుణమాఫీ అమలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం చేయని రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదగౌడ్, నాయకులు నారాయణ, ఈదా గౌడ్, రాములు, కృష్ణా హరి, సత్తయ్య, స్వామి, బాబు, పోచయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 19

గ్రామాలలోని ప్రజలు తమ ఇంటి చుట్టూ ఉ న్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. గురువారం మండలంలోని సాటపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్థాయి మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి



అక్టోబర్ రెండో తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా గ్రామంలోని మహిళలకు తమ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మహిళలు తడి చెత్త- పొడి చెత్తలను కూడా వేరు చేస్తూ ఉంటే, ఇండ్లలో వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ సమావేశంలో సూపరింటెంట్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ, కంప్యూటర్ ఆపరేటర్ మంగు, పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# పాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

భీమ్‌గల్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:

అక్రమంగా చర్చిని నిర్వహిస్తున్న పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మాల సంఘ సభ్యులు అన్నారు. పట్టణానికి చెందిన మాల సంఘం సభ్యులు అక్రమంగా రోడ్డును కబ్జా చేసి చర్చి నిర్వహిస్తి, మత మార్పిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకో వాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ కబ్జా చేసిన పాస్టర్ ఇశ్రాయిల్ పై గతంలోనే అధికా



రులకు పిర్యాదు చేశామని, దానికి మున్సిపల్ అధికారులు వారం రోజుల్లో గోడను తీసివేయ్యాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.కానీ నేటికీ కూడా ఆ గోడను కూల్చివేయ్యకుండ జాప్యం చేస్తూ తమకు ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వేంటనే స్పందించి ఆ గోడను తొలగించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు పాల్గొన్నారు.

## ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 19 : గ్రామాలలోని ప్రజలు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. గురువారం మండలంలోని సాటపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థాయి మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, మహిళలు తడి చెత్త- పొడి చెత్తలను కూడా వేరు చేస్తూ ఉంటే, ఇండ్లలో వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ సమావేశంలో సూపరింటెంట్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ, కంప్యూటర్ ఆపరేటర్ మంగు, పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.